చెన్నై | మంగళవారం | డిసెంబర్ | 4 | 2018
సాక్షి

# జన్యు మార్పిడి మందులదే భవిష్యత్

- ప్రొఫెసర్ కేఎన్ గణేష్

**టీ.నగర్:** జన్యు మార్పిడి మందులకు ఉజ్వల భవిష్యత్తు ఉన్నట్లు ప్రొఫెసర్ కేఎన్ గణేష్ వెల్లడించారు. శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఆధ్వర్యంలోని బయో మెడికల్ సైన్సెస్, టెక్నాలజీ అండ్ రీసెర్చ్ తరఫున ప్రొఫెసర్ ఎస్పీ త్యాగరాజన్ ఎండోమెంట్ ఒరేషన్ కార్యక్రమం సోమవారం డెంటల్ బేస్‌మెంట్ ఆడిటోరియంలో జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా తిరుపతి, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్) డైరెక్టర్ ప్రొఫెసర్ కేఎన్ గాంధీ విచ్చేశారు.



ప్రసంగిస్తున్న ప్రొఫెసర్ కేఎన్.గణేష్

ఇందులో డీఎన్ఏ, ఆర్ఎన్ఏల నుంచి మందుల తయారీ అనే అంశంపై ప్రసంగించారు. దీనికి సంబంధించి ప్రత్యేక ఒప్పంద పత్రంపై డాక్టర్ ఎస్పీ త్యాగరాజన్, ప్రొఫెసర్ కేఎన్ గణేష్ సంతకాలు చేశారు. అలాగే ప్రొఫెసర్ ఎస్పీ త్యాగరాజన్‌పై స్మారకోపన్యాసం చేశారు. జన్యు మార్పిడి మందులకు ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. దీనికి సంబంధించి నాలుగు మందులు విడుదలయినట్లు పేర్కొన్నారు. అలాగే తిరుపతి ఐసర్ ఆధ్వర్యంలో పెప్టైడ్ న్యూక్లిక్ యాసిడ్ (పీఎన్ఏ)కు సంబంధించిన ఒక పరిశీలన విజయవంతమైనట్లు పేర్కొన్నారు. ఇందులో ప్రొఫెసర్ బిజె రావు, రామచంద్ర వర్సిటీ డీన్ ఆఫ్ ఫ్యాకల్టీస్ ప్రొఫెసర్ మహేష్ వాకముడి, ప్రొఫెసర్ సాలోమోన్ ఎఫ్‌డి పాల్, డాక్టర్ చార్లెస్ ఇమ్మానుయేల్ జయరాజ్, బయో ఇన్ఫార్మెటిక్స్ సీనియర్ లెక్చరర్ హేమలత పాల్గొన్నారు.